
విజయార్కె
టార్గెట్
...789

# టార్గెట్
## ...789

**దేశంకోసం ప్రాణాల్ని సైతంగా పెట్టే దేశ భక్తుడతను, దేశద్రోహం నేరం మీద తను పట్టించి, ఉరిశిక్ష విధింపజేసిన ఆ అమ్మాయి చిన్న తనంలో తప్పిపోయిన తన కన్నకూతురనే నిజం తెలిసి తల్లడిల్లిపోతాడు. తండ్రి ప్రేమ, దేశభక్తి సరిహద్దు సంఘర్షణలో నలిగిపోతాడు. చివరికి అతడు తీసుకున్న నిర్ణయం ఏమిటి?**

కర్తవ్య నిర్వహణ వైపు నేను వేసే ప్రతి అడుగు నా వ్యక్తిగత జీవితానికి తీవ్ర విఘాతమవుతోంది. నా ఊపిరి చివరి క్షణం కర్తవ్య నిర్వహణే కావాలని నా కోరిక.

ఎక్కడ అన్యాయం, అరాచకం తలెత్తి, నా దేశ సమైక్యతకు భంగం వాటిల్లుతుందో, ఎక్కడ నా తల్లి భారతి కంటతడి పెడుతుందో, ఎక్కడ దేశద్రోహుల స్వార్థచింతన ఉపిరి పోసుకుంటుందో, అక్కడ నేను నా ప్రాణాలను పణంగా పెడతాను.

***

ఉజ్వల నర్సింగ్‌హోమ్.

ఓ నడివయస్కుడు కంగారుగా సీనియర్ డాక్టర్ సుగుణాదేవి రూమ్‌లోకి వచ్చాడు. “డాక్టరుగారూ మా అమ్మాయి పరిస్థితి సీరియస్‌గా ఉంది. గంటనుండి నొప్పులు పడుతోంది” కంగారుగా చెప్పాడు.

డాక్టరు సుగుణాదేవి హెడ్‌నర్స్‌ని పిలిచింది.

“గంటనుండి నొప్పులు పడుతుంటే ఏం చేస్తున్నారు?”

గంటనుండి తాను జూనియర్ డాక్టర్ బెడ్‌రూమ్‌లో వున్నారని చెబితే ఏం జరుగుతుందో తెలిసిన ఆ నర్స్, రెడీమేడ్ ఆన్సర్ చెప్పింది. “లేదు మేడం, మామూలు నొప్పులుట పెద్ద సీరియస్ కాదు”

“ఐసీ” తలపంకించింది. “పద నేనూ వస్తాను” అంటూ హెడ్‌నర్స్ వెంట నడిచింది.

ప్రాణాలరచేతిలో పెట్టుకుని ముందుకు కదిలింది నర్స్.

“మీ అమ్మాయి పేరేమిటి?” నడుస్తూనే అడిగింది అతడ్ని డాక్టర్.

“ధరిత్రి” చెప్పాడు.

“మీ అల్లుడేం చేస్తాడు?”

“దేశాన్ని ఉద్ధరిస్తాడు”

ఒక్కక్షణం అర్థంకానట్టు చూసింది. కోపం, కసి కలిసి వచ్చినట్టుగా వున్నాయతని మాటలు.

తను చేసిన పొరపాటు ఏమిటో అతనికర్థమయింది.

“క్షమించండి డాక్టర్” తలొంచుకుని అన్నాడు.

“ఫర్వాలేదు చెప్పండి. మీ అల్లుడేం చేస్తాడు?”

“సిబిఐ ఆఫీసర్”

ఆగి ఆశ్చర్యంగా చూసింది. అతను చాలా మామూలు మనిషిలా ఉన్నాడు. ఓ సిబిఐ ఆఫీసర్ మామలా లేడు. మరొకరైతే అల్లుడి హోదాని తమ హోదాగా చూపించుకుని నానా హంగామా చేసేవారు.

“మా అమ్మాయిని ప్రేమించి పెళ్ళిచేసుకున్నాడు. నిజం చెప్పాలంటే నాకీ పెళ్ళి ఇష్టం లేదు. పెళ్ళయ్యాక నా కూతురుతో మాటలు మనేసారు. కానీ ఇదుగో ఇలా నొప్పులు పడుతుందని తెలిసి పాపం, తల్లిలేని పిల్లండి, చిన్నప్పట్నుంచి గారాబంగా పెంచాను. అందుకే పట్టింపులు మాని వచ్చాను” అతను తన బాధ వెళ్ళబోసుకుంటున్నాడు.

“మీ అల్లుడెక్కడ?” ఆరో నెంబర్ వార్డులోకి అడుగుపెడుతూ అడిగింది.

"నా కోపమంతా అందుకేనండి. కనీసం భార్య నొప్పులు పడుతుంటే తనేమో దేశద్రోహులు, ఖూనీకోరులంటూ వాళ్ళగూర్చే అస్తమానం ఆలోచిస్తాడు."

ధరిత్రి దగ్గరికి వచ్చింది డాక్టర్ సుగుణాదేవి. "డాక్టర్... భరించలేని నొప్పులు" అవస్థపడుతూ చెప్పింది.

"పండంటి బిడ్డ కావాలాంటే ఆ మాత్రం నొప్పులు పడకపోతే ఎలా?" నవ్వుతూ ఆమెని పరీక్షించసాగింది.

"మరేం ఫర్లేదు, మరో గంటలో పండంటి బిడ్డను ప్రసవిస్తావు" చెప్పింది డాక్టర్.

"థాంక్యూ డాక్టర్" ధరిత్రి కళ్లనిండా తృప్తి.

"మీవారు సిబిఐ ఆఫీసరటగా!" ఆమె మూడ్‌ను డైవర్ట్ చేస్తూ అడిగింది డాక్టర్.

"అవునండి. చాలా స్ట్రిక్ట్ ఆఫీసర్" గర్వంగా చెప్పింది ధరిత్రి.

భర్త ప్రసక్తి రాగానే ఆమె మనసు ఆనందంలో తేలిపోయింది.

"మీరొచ్చేసరికి పండంటి బిడ్డను కానుకగా ఇస్తాను" మనసులో అనుకుంది ధరిత్రి.

ధరిత్రి మౌనాన్ని మరోలా అర్థం చేసుకొన్న డాక్టర్ "మీవారిని పిలిపించమంటావా?" అడిగింది.

"నో...నో... వద్దు డాక్టర్, ఆయనకు డ్యూటీ ఆరో ప్రాణం . ఈ పంచ ప్రాణాలు ఆయనవే. అతని కర్తవ్య నిర్వహణను నా కోసం పణంగా పెట్టొద్దు. ఆయనకు ఏమాత్రం అవకాశం ఉన్నా వచ్చేవాడు. ఏదో ఇంపార్టెంట్ వర్క్ వుండివుంటుంది" అంది. అప్పుడే మళ్ళీ కడుపులో సన్నగా ప్రారంభమైంది నొప్పి.

అదే సమయంలో...

***

ఇంటరాగేషన్ సెట్‌లో...

"ఖాన్"

జిత్తులమారి ఖాన్.

తను అనుకున్న పనిని సాధించడం కోసం, ఎంతటి అరాచకాన్ని అయినా సృష్టించడానికి వెనుకాడని వ్యక్తి.

అతని రెండు చేతులకు గొలుసులు కట్టబడి ఉన్నాయి. ఒంటిమీద చొక్కా లేదు. కండలు తిరిగిన అతని బాడీలో ప్రతీ అంగుళం కన్నింగ్ నేచరే!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Target+789**

* * *